# పరోపకారి

"సత్యశ్రీ"

పల్లెటూరు స్టేషన్ లో బండి ఆగింది: ముసుగు తన్ని పట్టి నిద్రపోతూన్న శేషాద్రిలేచి వళ్ళు విరుచుకున్నాడు బద్ధకంగా.

బయట యింకా చినుకులు పడుతూనే వున్నాయి. నిన్నప్రొద్దున్న పట్టుకున్న తుఫానుగాలి యింకా తగ్గనేలేదు. ఈగురుగాలోటి పైగా. ప్రేళ్ళు వంకర్లు తిరుగుతున్నాయి. కడుపులోనుంచి చలి పుట్టుకొస్తుంది.

"ఎక్కడైనా వెచ్చటికాఫీ దొరికితే బాగుణ్ను...కనీసం వేడివేడి టీ అయినా ఫరవాలేదు...!" అనుకున్నాడు శేషాద్రి మనస్సులో నే.

కిటికీలోనుంచి తలదూర్చి, ప్లాట్ ఫారం నలుప్రక్కలా, స్టేషన్లోకికలయచూచాడు. ఎక్కడో మూల స్టేషన్మాస్టరు గదిలో మినుకు మినుకుమనే గ్రుడ్డిదీపం వెలుగుతప్ప స్టేషనంతా అంధకారంలో మునిగిఉంది...! ఇదో వెధవస్టేషను. యిక్కడ బాడాపడమే బుద్ధితక్కువ...అసలు ప్లాట్ ఫారం మీద లైట్లుకూడా ఆరిపోయాయే...! బహుశ కిరసనాయిల్ అయిపోయి వుంటుంది... ఛీ...! అయినా తనకెందుకీ వెధవగొడవ!

గిరుక్కున లోపలకు తిరిగాడు శేషాద్రి. రగ్గును కాస్త జాగ్రత్తగా కప్పుకుని,ముడుచుకుని, కిటికీకి జేరబడి కూర్చున్నాడు. సిగరెట్టు వెలిగించి, ఆ వెచ్చదనంలో ఏదో ఊహిస్తూ, తాపీగా శూన్యంలోకి చూస్తూండిపోయాడు.

బయట అంతా అంధకారం...వర్షపుజడి కొద్దికొద్దిగా పడుతుంది. దూరంగా పొలాలమీద పచ్చటి పైర్లు, చీకట్లోమసి పూసుకున్నట్టు కళావిహీనంగా కనిపిస్తున్నాయి. ఎత్తుగా కనుపించే తాటితోపులు, చెదరిపోయిన దెయ్యాల మందలా వెనక్కు పరుగెత్తుతున్నాయి.

ఆ కంపార్టుమెంట్ లో ప్రస్తుతం తనొక్కడే మేలుకొనివుండి తనతోటె అంతవరకు కబుర్లు చెప్పిన, 'తెలుగు కాబూలీవాలా' గుర్రు పెడుతు బెర్తుమీద పొర్లుతున్నాడు. అటు యిటు కదలినప్పుడల్లా బెర్తు కిరకిరలాడుతుంది.

ఎందుకైనా మంచిదని దానిక్రిందనుండి తప్పుకుని ప్రక్కకు జరిగి కూర్చున్నాడు. తనకు మెలకువ వస్తే మళ్ళిగింజుకున్నా నిద్రపట్టదు. అసలు ప్రయాణాల్లో అసలే పట్టదు...కూర్చుని కూడా నిద్రపోతున్నారు వాళ్ళకెలానిద్రపడుతుందో తనకర్థంకాదు.. శేషాద్రి బలవంతంగా కళ్లుమూసుకుని నిద్రపోవడానికి ప్రయత్నించాడు గాని కన్నుమూతపడిందికాదు.

కిటికీలోనుంచి తలదూర్చి మరొకసారి బయటకు చూచాడు. దూరంగా బారులు తీర్చినలైట్లు క్రమంగా దగ్గరకొస్తున్నట్టు అనిపించింది.

ఎందుకోవళ్లు పులకరించింది శేషాద్రికి.

"ఎవిటో?" అని చప్పరించాడు. ఒక వెచ్చటినిట్టూర్పు వదిలాడు. తన అమూల్యమైన హృదయం అక్కడే దిగవిడిచాడు. కాదు తనకు తెలియ—కుండానే ఎల్లవేళలా ఆ వూరులోనే విహరిస్తూంటుంది...అదంతా తలచుకుంటే పెద్ద గాథ...! అదంతా యిప్పుడెందుకు?" యింకా ఏవో ఏవో ఆలోచించేలోగా రైలు ప్లాట్ ఫారంమీద ఆగింది.

స్టేషన్ కాస్త పెద్దది కావడంవల్ల అర్ధరాత్రయినా సందడిగావుంది. శేషాద్రి దిగి, కాస్త వేడి వేడి టీ త్రాగి, ఫ్లాస్కులో కూడా పోయించుకుని వచ్చి యధాస్థానం ఆక్రమించాడు. బెంచీలు ఖాళీగా వుండటం వల్ల, కాళ్లుచాచి రగ్గు ముసుకుపెట్టి పడుకున్నాడు. తెల్లవారి 10 గం॥ అయితేగాని తన ఊరు చేరడు..."ఈ లోగా యిక లేచే అవసరం ఏముంది...?" అనుకున్నాడు.

అప్పుడప్పుడే రైలు కదులుతుందనగా, ఎవరో స్త్రీ, తలుపు త్రోసుకుని ఎక్కి, తలుపు మళ్లీ వేసింది. చంకలో చంటిపిల్లవాడు కాబోలు ఏడుస్తూన్నాడు. పడుకున్నవాడల్లా, కొద్దిగా లేచి, చూచి, మళ్లీ పడుకుండిపోయాడు. ఆమె అటువైపు తిరిగి తలుపు వేస్తూడటంవల్ల ముఖం సరిగా కనిపించలేదు.

"ఎవరో పాపం...! చంటిపిల్ల తల్లిలా వుంది- యింత అర్థరాత్రి, వర్షం గాలిలో ప్రయాణం కాకపోతే ఏంపోయింది...? పైగా చంటిపిల్ల వున్నట్టుంది! ఎవరో పాపం! వెంటకూడా ఎవరూ లేనట్లున్నారు..." అంటూ కాసేపు జాలిపడ్డాడు శేషాద్రి.

ఆమెవచ్చి, శేషాద్రి పడుకున్న సీటుకు వెనుకగావచ్చి, అటువైపు ముఖంపెట్టి కూర్చుంది.


ఆమె వర్షంలో తడిసినట్టుంది... బట్టలునీళ్ళుకారుతూన్నై. తలతడిసి, నుదుటిమీదకు నీటిబిందువులు రాలుతూన్నాయి. బట్టలు తడిసి వుండటంవల్లేమో చలికి, భుజంమీద ఉన్న చంటివాడు ఏడుస్తూన్నాడు. ఆమె సముదాయిస్తూంది.

ఈ అల్లరికి ఆ పెట్టెలో పడుకున్న కొందరు మేలుకొని, కాసేపు విసుక్కుని, నిద్రమత్తుకు ఆగలేక మళ్ళీ పడుకున్నారు. బెర్తుమీద పడుకున్న కాబూలీవాలా ఏదో గొణుక్కుని, రగ్గుముఖంనిండా, చెవులనిండా కప్పుకుని మరో ప్రక్కకి తిరిగి పడుకుండిపోయాడు.


మంచి పుస్తకం! కొంచెం వెల!

నేడే ఒక పుస్తకం కొనండి!

ఏనుగుల్ని గురించి ఎన్నడూ ఎరగని వింతలు




వాటిస్వభావాలు, విచిత్ర చిత్తవృత్తులు, ధైర్య సాహసాలు, తెలివితేటలు, సరదాలు, వినోదాలు, దుర్మార్గాలూ అచ్చంగా నిరూపించేఅద్భుత చరిత్ర.

(అంగ్లానికితేటతెనుగు)

రూ. 1-50

దక్షిణ భాషా పుస్తక సంస్థ ఆదరంతో ప్రకటితం

మీ మామూలు బుక్ షాపులో కొనండి

లేదా మాకు వ్రాయండి.

ఆంధ్రప్రదేశ్

బుక్ డిస్ట్రిబ్యూటర్స్.

రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు.

ఆమె శేషాద్రి పడుకున్న బెంచీకి మరీ దగ్గరగా వుండటంవల్ల, ఆ కుర్రవాడి ఏడుపు శేషాద్రి చెవుల్లో బాకాలు వూదినట్లు మరీ గింగురుమంటూంది - రగ్గును చెవులమీదకు లాక్కొని ముడుచుకుని పడుకున్నాడు కాని ఎంతోసేపు ఓపిక పట్టలేక లేచి కూర్చుండిపోయాడు శేషాద్రి.

"యిదెక్కడిగోల...!" అనుకున్నాడు. కానీ క్షణంలోనే జాలివేసింది ఆ కుర్రాడి మీద–"అసలు యింతగా ఏడవడానికి కారణం బహుశా బాగా తడిసి వుండటం వల్ల, చలికి తట్టుకోలేకపోతూండాలి...! అవును మరీ! తను మామూలుగా వుండి కూడా ఈ దురుగాలికి వణికిపోతూన్నాడు. ...పాపం ... చంటి కుర్రాడు...! అసలు యింత ఈదురుగాలిలో, చంటికుర్రాడితో అర్ధరాత్రి ప్రమాణం చెయ్యమని ఎవడు చెప్పాడు ఈవిడకి...?"

తను కప్పుకున్న రగ్గుతీసి ఆ కుర్రాడికి కప్పమని యిద్దామా అనుకున్నాడు శేషాద్రి. ఏమో! ఒక వేళ ఆమె నిరాకరిస్తే తనకది ఎంత అవమానం? అయినా తన కెందుకీ గొడవలన్నీ...! అంటూ తనలో తనే సమాధానపడ్డాడు.

ఆమె భుజంమీద పడుకున్న కుర్రాణ్ని మరో భుజంమీదకు మార్చుకుంది.

ఈ సారి ఆమె ముఖం ప్రక్కవాటుగా స్పష్టంగా కనిపిస్తూంది...

శేషాద్రి ఆమెముఖం చూడగానే ఉలిక్కిపడ్డాడు!...

"ఎవరది...? సుభద్రేనా...?! యింత రాత్రిలో యిలాటి సమయంలో వంటరిగా బయలుదేరాల్సిన అవసరం ఏముంటుంది...? బహుశా కాదేమో!"

అయినా అనుమానం పీడిస్తోంటే, యిక అక్కడ కూర్చోలేక. అటువైపు గేటుదగ్గరకు వెర్రిమిషతో లేచివెళ్ళాడు. ఆమెను చూచిన తరువాత స్తబ్ధుడై నిలబడిపోయాడు శేషాద్రి...!

"సుభద్రే...! యిదేంఖర్మ...!" అనుకున్నాడు.

ఆమె అప్రయత్నంగా తలఎత్తి, ఎదురుగా నిలబడ్డ శేషాద్రిని చూచి తెల్లబోయింది...వెంటనే మాటరాలేదు... ముఖం దిగులుగా దించేసింది.

"ఏమిటి సుభద్రా...? యిదేమిటి...? యింతరాత్రిలో... చలిగాల్లో... ఎక్కడికి బయలుదేరావు...?"

ఆమె సమాధానం యివ్వలేదు. ఇచ్చే స్థితిలో లేనట్టే కనిపించింది. ఆమెముఖం చూస్తే వ్యాకులతతో నిండినట్టువుంది. కళ్లు వాచి ఎర్రపడ్డాయి. అంతకుముందు బాగా ఏడ్చినట్టు కనిపిస్తోంది ఆమెపరిస్థితి.

ఏదో అఘాయిత్యం జరిగివుంటుం దనుకున్నాడు శేషాద్రి. అయితే ఆ అఘాయిత్యం ఏమిటో అర్థంకాలేదు.

గుచ్చిగుచ్చి అడిగినమీదట ఆమె సమాధానం యిచ్చింది దిగులుగా..."బాబాయి దగ్గరకు...!"

"బాబాయి దగ్గరకా...? దేనికి...? రాత్రిబండికి బయలు దేరాల్సిన అగత్యం ఏమొచ్చింది...? 5 గంటలబండి వుందిగా! ...లేకపోతే తెల్లవారి ఏడున్నరబండి వుందిగా...! అసలు ఒక్కదానివే బయలు దేరావు? రామారావు ఏడి?" ఏదో అనుమానం పీడిస్తూనేవుంది శేషాద్రికి.

ఆమె సమాధానం యివ్వలేదు. పవిట కొంగులో ముఖందూర్చి, చంటివాణ్ని రొమ్ములకు అదుముకుంటూ బావురుమంది సుభద్ర...!

తికమకలు పడ్డాడు శేషాద్రి. ఆమె అంత యిదిగా ఎందుకేడుస్తోందో అర్థం కాలేదు. ఒకవేళ రామారావుతోగాని ఏమైనా కీచులాట పెట్టుకుందా...? అది అసంభవం! తనకు తెలిసినంతవరకూ వాళ్ళిద్దరిమధ్య ఏవిధమైన స్పర్థలుండవు—ఎలావుంటై...? సుభద్ర రామారావును కోరికోరి చేసుకుంది!

శేషాద్రికి ఈ ఊహ తట్టగానే ఏదో పూర్వస్మృతి జ్ఞప్తికొచ్చి వళ్ళుపులకరించి ఒక పెద్ద నిట్టూర్పువదలి మళ్ళీ వెంటనే సమాధానపడి ఆమెకు ఎదురుగా వున్న సీటులో కూర్చున్నాడు. అంతేగాని, అలా అని అడగటానికి ధైర్యం చాలిందికాదు.

ఈదురుగాలి యింకా తగ్గనేలేదు. వర్షపు జడిమాత్రం తగ్గింది. కిటికీలోనుంచి చూస్తోంటే, నల్లమబ్బుల్లో దశమినాటి చంద్రుడు మసకమసగ్గా కనిపిస్తున్నాడు. దూరంగా ఏటిమలుపులు అస్పష్టంగా కనిపిస్తున్నాయి. ఏటివారన కనిపించేచెట్లు ఎవరో తరుముతూన్నట్టు వెనక్కి పరుగెత్తుతున్నై.






# పరోపకారి

సుభద్రచంకలో కుర్రాడిఏడుపు కొంచె తగ్గింది. కాని చలికి యింకా వణుకుతూనే వున్నాడు. సుభద్రకూడా వణుకుతూంది.

శేషాద్రికి ఏదోతట్టినట్టై, ఆ సీటులో నుంచిలేచి తను పడుకున్న సీటులోకివెళ్ళి రగ్గు ఫ్లాస్కు తెచ్చాడు.

"ఇదిగో! చూడుసుభద్రా! వాడెలా వణుకుతున్నాడో...! యిదికప్పు!"అంటూ యిచ్చాడు. సుభద్ర మారుమాటాడకుండా రగ్గుతీసుకుని వాడికిమాత్రం మందంగా కప్పింది.

శేషాద్రి ఫ్లాస్కులో టీని కప్పులోపోసి సుభద్రకి అందివ్వబోయాడు—

"వద్దు శేషాద్రి—రాత్రుళ్ళు వాడికి టీ పట్టించను—"అంది సుభద్ర.

"శేషాద్రికి ఏదో షాక్ తగిలినట్లయి వెంటనే సర్దుకున్నాడు.

"పోనీ నువ్వు తీసుకో—బాగా తడిసి వున్నావు......చలివెయ్యడంలేదూ—?" అన్నాడు అతి దీనంగా, ప్రాధేయపడుతూ.

సుభద్రకాదనలేక పోయింది...అయిష్టంతోటే. మర్యాదకోసం తీసుకుంది.

భుజంమీద చంటివాడు—రగ్గువుండటం వల్ల వెచ్చగా యిక కదలకుండా పడుకున్నాడు.

వాళ్ళిద్దరి మధ్యా కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా గడిచాయి. వూరికే వుండలేక శేషాద్రే ప్రశ్నించాడు:

"మరి రామారావేడీ...? ఒక్కదాన్నే చంటివాడితో ఎలా పంపాడు...? అసలు యింత తొందరగా బాబాయి దగ్గరకు వెళ్లాల్సిన అవసరం ఏమిటే..?"

'యిందాకటి ప్రశ్నే వేశావు!' అన్నట్టు చూచి తలదించుకుంది సుభద్ర."బాబాయికి ఏమన్నా యిదిగావుందా...?" అన్నాడు శేషాద్రి తను ఊహించింది ఎంతవరకూ నిజమైవుంటుందోనని. ఈ మధ్య 'బాబాయి'కి ఒంట్లో బాగోలేదని ఎక్కడినుంచో గాలి కబురువస్తే విన్నాడు. ఒక వేళ ఆకారణమే అయి వుంటుంది...! అనుకున్నాడు.

"అవును-' అన్నట్టు తలవూపింది సుభద్ర.

శేషాద్రి ఉలిక్కిపడ్డాడు-"నిజమే నన్నమాట" తనూహించిందే నిజమైంది...!

సుభద్ర మరీ దిగులుగా వుంటం కనిపెట్టి వూరడింపుగా నాలుగుమాటలు చెప్పి యిక ఎక్కువగా మాట్లాడించకూడదనుకున్నాడు. మాట్లాడించినా సరిఅయిన సమాధానాలు వచ్చేటట్లు కనిపించలేదు శేషాద్రికి...

మాట్లాడకుండా కిటికీకి జేరబడి బయటికి

చూస్తుండి పోయాడు. సుభద్ర అలానే జేరబడి కుర్రాణ్ని రొమ్ములమీద పడుకోబెట్టుకొని కునికిపాట్లు పడుతూంది...

రైలు దడదడ శబ్దంచేస్తూ వంతెనదాటి పోయింది. లయబద్ధంగా రైలు చప్పుడు చేస్తూ నడుస్తూంటే శేషాద్రి ఏదో ఊహిస్తూ మబ్బు క్రమ్ముకుంటూన్న ఆకాశంలోకి చూస్తున్నాడు.

"ఏనాటి సుభద్ర...! తను ఎప్పుడైనా ఊహించాడా"? ఈ విధంగా కనిపించడం సంభవిస్తుందని...! చిత్రంగా లేదూ...?"

నిట్టూర్పు విడిచాడు శేషాద్రి.

శేషాద్రి ఒకసారి ముఖం త్రిప్పి సుభద్ర కేసి చూచాడు. ఆమె బెంచీకి జేరబడి నిద్రకు తట్టుకోలేక అలానే కళ్ళుమూసుకుని కునికిపాట్లు పడుతూంది. పైనఉన్న లైట్ల కాంతి ఆమె ముఖంమీద పడుతోంది. నెల వంకలా వంగిన కనురెప్పల్లో వంపుతిరిగి వున్న పెదాల్లో, తను సృష్టించుకుని కూడ కట్టుకుని కష్టంగా దాచుకున్న భావాలు ఏవో చెల్లాచెదరై ముక్కలు ముక్కల్లా కనిపిస్తూంటే, ఒక్కొక్కదాన్ని ఏరి ఏర్చి దగ్గరగాచేర్చిఅతుక్కుంటూన్నాడు శేషాద్రి!

"తనుఆకళ్ళల్లోనే ఏవో గగనకుసుమాల్ని చూచేవాడు ఒకప్పుడు. అవన్నీ రాలి సరాసరి గచ్చి తన వడిలోనే పడతాయనుకున్నాడు...!

అసలు న్యాయంగా ఆలోచిస్తే సుభద్ర ఎవరు...? శాస్త్రప్రకారంగా తనసొత్తు! స్వయంగా తన తల్లికి మేనగోడలు...! ముఖ్యంగా తను సుభద్రను ఆకర్షించలేక పోవడానికి తనలోవున్న లోపం ఏమిటి...? ఆ రామారావులో ఏముందని? రోజుకో యిస్త్రీజత మార్చడం తప్ప...!

తను అందగాడు కాడా...? అలా అని ఎవరనగలరు...? అంతలోనే వెనుక నుంచి ఎవరో వెన్ను చరిచి. "పీత...!...పీత!!" అని కేక వేసి నవ్వింది.

అదిరిపడ్డాడు శేషాద్రి...


తన దృష్టిపథంలో ఎప్పటిదో, ఏనాటిదో శివాలయంలో వీధి బడి కనిపించింది...! ఎటు చూచినా గోల...తనకేసే చూచినవ్వుతూన్నారే వెధవలు...తనకు అప్పుడు తల బోడిగా వుండేది...! చిన్న పిలకఒకటి వుండేది...ఎప్పుడూ ఆ కుంటి పంతులు, ఆ పిలక పట్టుకులాగి నెత్తిన మొట్టేవాడు... క్లాసులో అంతా గొల్లుమనేవాళ్ళు... రామారావు, సుభద్ర, తనూ ఒకే తరగతిగా అప్పటిలో! అందరితోపాటుగా సుభద్రా నవ్వేది...అందరూ కలిసి తనకు పేరు పెట్టలేదూ-? తను పీతలా అడ్డంగా నడుస్తాడట...! వెధవలు - ఓర్వలేని వెధవలు... మొన్న మొన్నటి వరకూ అదే పేరుతోనే పిలచేవాడు రామారావుగాడు...! సుభద్ర మాత్రం యిదివరలో తనకేసి చూచి వూరికే నవ్వేది...! ఎందుకు నవ్వేది? తన్ను ఉడికించడానికా...? ఏడిపించడానికా...? తనకేం లోపం వుందని...?

బొగ్గు నలక కంట్లో పడగానే ఉలిక్కిపడ్డాడు శేషాద్రి. ఊహా ప్రపంచం చెల్లాచెదురై మామూలు ప్రపంచంలో పడ్డాడు.

సుభద్రకేసి చూచాడు. ఆమె నిద్రపోతోంది. అలా నేకూర్చుండి కిటికీలోనుంచి తలపెట్టి చూచాడు. ఏదో స్టేషన్ సమీపిస్తోంది. ఈ వచ్చే స్టేషన్‌లోనే సుభద్ర దిగిపోతుంది కాబోలు!" అనుకున్నాడు. శేషాద్రిలో నిరుత్సాహం ప్రవేశించింది తలచుకోగానే. స్టేషన్ మరీదగ్గరకు రావడం వల్ల సుభద్రను లేపాడు.

స్టేషన్ వస్తుంది! యిక్కడేగా దిగేది... ఒక్కదానివి...! పైగా యింతరాత్రిలో బండెవరు కడతారు? అసలు ఆరోడ్డంతా


# ఇవి తెలుసుకొని మీరు సుఖపడండి.




సంసార జీవితం అనుభవించుచు కూడ, ఆపరేషను మందులు లేకుండా పిల్లలు పుట్టకుండా చేసుకోవడానికి ప్రపంచంలో వివిధ దేశాలలో గల ప్రముఖ డాక్టర్లు, నవీనముగా కనుగొన్న, **21** మార్గాలు 'సంతానము' అనే తెలుగు పుస్తకంలో వున్నాయి. అవసరం లేనపుడు గర్భం రాకుండాచేసే మార్గాలు, అసలు సంతానమే లేనివారికి అందుకు కారణాలు, కలిగేమార్గాలు, సుఖప్రసవానికి గర్భిణీ స్త్రీలు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, పసిపిల్లలను పుష్టిగా, ఆరోగ్యంగా, ఎక్కువ ఖర్చులేకుండా పెంచే మార్గాలు. అవుసరమైనచోట్ల బొమ్మలతో సహా ఎ. ఎస్. మూర్తి, యం. ఎ. వారు 'సంతానం' అనే పుస్తకంలో వ్రాశారు. అనేక సంసార సమస్యలను తీర్చగల అపూర్వ గ్రంథం వెల రు. 3.50 పోస్టుఖర్చులు ఉచితం. మీరు చదివి తీరవలసిన పుస్తకం ఇది క్రిందిచోటనే దొరుకును. మూర్తి & వినాయకం 33, పీటర్సురోడ్డు, మద్రాసు-14 కు ఉత్తరం వ్రాస్తే మీకు కూడ ఒక పుస్తకం వెంటనే పోస్టుద్వారా పంపబడును.

SWASTIK

# ★ పరోపకారి ★

బురదగా వుంటుంది! ఎలా వెళతావో ఏమిటో!' అన్నాడు శేషాద్రి జాలిగా.

సుభద్ర కంగారుగా లేచి, రగ్గుతీసి, చంటివాణ్ని భుజంమీద వేసుకుంది. రగ్గుతీసి మడతపెట్టి, శేషాద్రికిచ్చింది.

అప్పటికి తెల్లవారుఝాము 8 గంటలు అవుతూంటుంది. మసకమసక చీకటి ఇంకా పోలేదు. చిన్న చిన్న తుంపరపడుతూనే వుంది. ఈదురుగాలి తగ్గలేదు.

స్టేషన్ రాగానే ఫ్లాట్‌ఫారం మీదకు వచ్చి ఆగింది రైలు.

సుభద్ర, చంటివాణ్ని భుజంమీద వేసుకుని, శేషాద్రితో 'వస్తా'ననిమాత్రం చెప్పి, రైలు దిగిపోయింది.

శేషాద్రి ఇదంతా స్తబ్దుడై చూస్తూండిపోయాడు.

ఒంటరిగా ఎలా వెళుతుంది సుభద్ర. యిక్కడనుంచి మరో మూడుమైళ్ళు బండిమీదపోవాలి.

అలానే ఆలోచిస్తూ గేటుకు జేరబడి చూస్తుండగానే, సుభద్ర స్టేషన్ గేటుదాటి అంతర్ధానమైనట్టు, శేషాద్రిదృష్టిలోనుంచి తప్పుకుంది.

శేషాద్రికి వెంటనే ఏదో మెరపులా తట్టగానే, హడావిడిగా రగ్గుఅవీ అన్నీ వుండలా చుట్టి, చేతిసంచిలో త్రోసి, వెంటనే రైలు దిగాడు.

దిగి రెండడుగులు వెయ్యగానే రైలు కదిలిపోయింది. గబగబా నడిచి, స్టేషన్ బయటకొచ్చాడు

బయట, బండివాడికోసం వెదుకుతూన్న సుభద్ర, శేషాద్రిని చూచి తెల్లపోయింది.

"ఏమిటి శేషాద్రీ...! నువ్వు కూడా దిగావేం?" అంది నివ్వెరపోతూ!

"ఏమీ లేదు— నేనుకూడా మామయ్యను చూచిపోదామని...! పాపం ఎలావుందో ...!ముఖ్యంగా నిన్ను ఒక్కదాన్నే వెళ్ళనివ్వడం—!" నీళ్ళు నమిలాడు శేషాద్రి.

"నాకేం భయం! ఎన్నిసార్లు వెళ్ళలేదని ...!నాకేమన్నా వూరుకొత్తా...? పాపం! నా గురించి నువ్వు మధ్యలోదిగి, అవస్థపడటం దేనికి...?" అంది సుభద్ర అతనికేసి జాలిగా చూస్తూ.

"అవస్థేముంది...! మామయ్యను చూచినట్టూ వుంటుంది...అదీగాక అక్కడనుంచి మా వూరుకి బస్ రూట్ వుందిగా. మధ్యాన్నం బస్‌కి వెళతాను—"

దేనికో సుభద్ర అయిష్టంగానే కనిపించింది...చివరకు మనస్సులో వున్న ఉద్దేశాన్ని బయట పెట్టేసింది...!

"అదికాదు శేషాద్రీ...! మనిద్దరం కలసి వెళ్ళడం...! అంగులో అది పల్లెటూరు... నీకు తెలియందేముంది...?" అని తల దించుకుంది అస్పష్టంగా అన్నమీదట. అలా అంటే మానతాడేమో అనే ఉద్దేశించింది.

శేషాద్రికి షాక్ తగిలింది. అయినా వెంటనే తట్టుకోగలిగాడు.

"అదికాదు సుభద్రా...! మనిద్దరంకలిసి వెళితేమాత్రం ఎవరేమనుకుంటారూ? నేనేమయినా పరాయివాణ్నా...? మీబాబాయి మాత్రం ఎవరు? మా అమ్మకు తమ్ముడు కాడా?" అని కొన్ని క్షణాలు ఆగి "యిటువంటి సమయంలో నువ్వొంటరిగా వెళుతోంటే సహాయంగా వుండి పంపే అర్హత నాకు లేదా సుభద్రా...?" అన్నాడు శేషాద్రి కొస్త ఉద్రేకంగా, అది తన జన్మహక్కుగా పరిగణిస్తూ.

ఈ మాటకి సుభద్ర తెల్లపోయింది. అంత దిగులులోనూ శేషాద్రి అన్నమాటకి నవ్వు వుంది లోలోనే...? మొదటినుంచీ యింతే తిక్కరకం అనుకుంది.

"అదికాదు శేషాద్రీ! లేనిపోని అవస్థ ఎందుకని అన్నాను.! అంతకుతప్ప ఏమీ లేదు. నీ యిష్టం! రా! నేవద్దనడంలేదు!" అంది సుభద్రనవ్వుతూ.

శేషాద్రి వెంటనే బండివాణ్ని వీపుమీద చరిచి లేపాడు.

"పేటకు బండికట్టాలి..."

వాడుకొత్తనసిగాడు నిద్రమత్తులో. అదంతా బురదవుంటుంది గాబట్టి మూడు రూపాయిలిస్తేగాని బండికట్టనన్నాడు.

బండిబయలుదేరింది. బురదగుంటల్లో పడుతులేస్తూ నడుస్తోంది. సగందూరంవరకు బండివెనకాల నడిచాడు శేషాద్రి.

ఇక మర్యాదగా వుండదనుకుందేమో సుభద్రే బండెక్కమంది. ఎక్కి వెనకాల జేరబడి కూర్చున్నాడు శేషాద్రి.

(49-వ పేజీ చూడండి)


## తరచుగా మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైనచిహ్నము శరీరాన్ని గుల్లచేయకమేకాకుండా యీ వ్యాధి తినబంధంలో చిక్కిన వారిని ఆరోజుకారోజు మృత్యువుకు ఆసన్నులచేయును ప్రథమదశలో శారీరక మానసికశ్రమలకు యిబ్బగ్గించకుండుట, నడుములో నొప్పి, చూపు మాంద్యము తొడల్లో తిమ్మిరి నరముల బలహీనతతో యీ వ్యాధి బొడచూపును. పైలక్షణములతో కూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో అధికదాహం ఆకలి గొంతు నోరు ఎండుట దురదలు కాళ్ళలో ఎర్రవెళ్లు తూకింతగుడు శరీరమంతా పొక్కులు కీళ్ళనొప్పులు. కంటిపొరలు. క్షయ గడలు రాచపుండ్లు యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధులు యెన్నో సంభవింపవచ్చును

"వీనస్ ఛారమ్" మాత్రలు వాడి అనేక వేలమంది తమబాధల నుండినివారణపొంది మృత్యుకరాళము నుండి రక్షింపబడిరి "వీనస్ ఛారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనాని వైద్యవిధానప్రకారం అమూల్య ఓషధుల రాకపదార్థముల, ప్రాణావిక జంతుముల సారముతో తయారైనవి. "అమిత దాహం తగ్గి .. పలుమారు మూత్రవిసర్జనచేయు అవసరము 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును కొద్ది రోజులలోనే మీకు పగానికిపైగా స్వస్థతచేకూరినట్లనిపించును "వీనస్ ఛారమ్" కొద్ది వ్యయముతో సుఖముగా, తేలికగా సేవించవచ్చును దీనికి ప్రత్యేకపథ్యము లేదు నిరాహారముతో నుండే అవసరంలేదు రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు యిదివరకటికంటె యెక్కువరకాల ఆహారపదార్థములు తినికొనవచ్చును వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును

ధర 50 మాత్రల సీసా రు. 6-75

ప్యాకింగు పోస్టేజి ఉచితము.

లభించు స్థలము,


Venus Research Laboratory (A.P.W)

P O Box No 587. Calcutta.



పోస్టల్ ట్యూషన్‌ద్వారా

## చిత్రలేఖనం అభ్యసించండి



మిత్రులారా,

ఒక అవకాశం నేను మీ సాన్నిధ్యంలో ఉన్నది. ఇండియాలోగాని, బయటగాని మీరు ఎక్కడఉన్నా చిత్రకళ సులభమైన పోస్టల్ ట్యూషన్ద్వారా నేర్చుకొనవచ్చును. పాఠములు సులభమైన ఇంగ్లీషులో అనేకమైన డ్రాయింగులతో బోధింపబడును. పురుషులుమాత్రమే కాదు, స్త్రీలుకూడ వందలాదిగా చేరుచున్నారు. మీరును నేడు ఎందుకు చేరకూడదు? 25 న. పై. స్టాంపులు పంపుచు మీ అడ్రసు ఇంగ్లీషులో స్పష్టంగా తెలుపుచు ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

SANTHANU'S ART INSTITUTE,
C/o. CHITIRAKULLAN
Chintadripet, MADRAS 2.

ఇది దక్షిణాఇండియాలో సుప్రసిద్ధులైనఆర్టిస్టు శంతాను గారిచే నడుపబడుచున్నది.

# ★ పరోపకారి ★

(12-వ పేజీ తరువాయి)

తాటితోపులో సూర్యుడు పొడిచాడు. ఏటివారంతా స్వర్ణ కాంతుల్లో మునుగుతోంది. లిమేరంలోవున్న పూరిగుడిశెలు బంగారు వర్ణంతో వున్నాయి.

బండివచ్చి బాబాయి యింటిముందర ఆగింది.

ఇద్దరూ బండిదిగారు.

శేషాద్రి బాబాయి యింటిదగ్గర వాతావరణం ఏదో భీభత్సంగా ఊహించుకున్నాడు. కాని అటువంటి దేమీ లేక ప్రశాంతంగా వుండటం చూచాక శేషాద్రికి ఏదో అనుమానం వేసింది. "తనతో అబద్ధ మాడిందా సుభద్ర-"— అనుకున్నాడు.

జంకుతూనే గుమ్మం దాటాడు.

అరుగుమీద, పేము కుర్చీలో కాళ్లుచాపి పడుకుని, 'చర్చిల్ సిగార్' అంతసైజులో లంకాకుచుట్ట కట్ట కాలుస్తూ పడుకుని వున్నాడు బాబాయి.

గుమ్మంలో వీళ్లను చూడగానే తెల్లబోయాడు బాబాయి. సుభద్రమాత్రం చంటి వాణ్ని భుజాన్న వేసుకుని గబగబా లోపలికి వెళ్లిపోయింది.

బాబాయికి యిదంతా ఏమిటో అర్థం కాలేదు. శేషాద్రిమాత్రం కొయ్యలా నిలబడిపోయాడు. బాబాయంటే చచ్చే భయం శేషాద్రికి.

"ఎక్కడనుంచి రా...? రా..! కూర్చో. నిలబడ్డా వేం..?" అన్నాడు బాబాయి.

"యిక్కడినుంచే మావయ్యా..!" నసిగాడు శేషాద్రి వెంటనే ఏం సమాధానం తోచక.

"యిక్కడనుం చేమిటి నీ ముఖం..! రామారావేడి..? సుభద్రను యిక్కడ దిగబెట్టమని పంపాడా..?" అన్నాడు బాబాయి.

శేషాద్రి కొంత తేరుకున్న మీదట, సుభద్ర రైల్లో కలసినసంగతి మొదలుకొని విషయం అంతా చెప్పుకొచ్చాడు.

బాబాయి యిది విన్నమీదట, అసలు విషయం గ్రహించాడు. మళ్లీ వాళ్లిద్దరిమధ్య ఏవో అభిప్రాయభేదాలు వచ్చి వుంటాయి అనుకున్నాడు. సుభద్ర అలిగి, యిలా వస్తుయ్యడం, తను రామారావు దగ్గరకువెళ్లి, చివాట్లు పెట్టో, నచ్చ చెప్పో యిద్దరిమధ్య రాజీ కుదర్చడం పరిపాటే బాబాయికి. అందుకని బాబాయి ఏమంత ఆశ్చర్యపోలేదు ఈవిషయంలో. శేషాద్రికి మాత్రం చాలా ఆశ్చర్య మనిపించింది.. "యిదెప్పటి నుంచి..!" అనుకున్నాడు.

మొత్తంమీద శేషాద్రిచేసిన పనికి చాలా మెచ్చుకున్నాడు బాబాయి.

"మాచావురా శేషాద్రి! సుభద్ర మీఅమ్మకు మేనకోడలు కాబట్టి నువ్వు అభిమానంతో, అది ఒక్కతే ఏమవుతుందో అనేఉద్దేశంతో వచ్చావు—అరామిగాడికిఅదీ లేదు మాచావా ...?అన్నాడు బాబాయి శేషాద్రి వుబ్బిపోయాడు.నిజమే! సుభద్రతనకు పరాయిదా అనుకున్నాడు.

అసలు విషయం శేషాద్రికి తెలిసిందనే ఉక్కురోషంతో సుభద్ర బయట కొచ్చింది గబగబా...నీళ్లు దేరిన కళ్లల్లోనుంచి రోషం బయటకు చిమ్ముతోంది.

"అదికాదుబాబాయి ఆయ నేమీఅనలేదు. నేనే వచ్చాను ఊరుకే చూద్దామని అంతే!" అంటూ లోపలకి వెళ్ళిపోయింది మళ్ళీ.

సుభద్ర ఉద్దేశాన్ని కనిపెట్టి బాబాయి నవ్వేశాడు.

"అవునే!" వాడిమీద అలిగి వచ్చినా, వాణ్ని ఏమైనా అంటే మళ్ళీ వినుకోసు కొస్తావు! నేనున్నాగా మీ యిద్దరి మధ్య రాజీ కుదర్చటానికి అంటూ నవ్వి లోపల కెళ్ళి చంటివాణ్ని ఎత్తుకొచ్చాడు బాబాయి.


మధ్యాహ్నం భోజనాలు అవీఅయిపోయిన తరువాత తాపీగా కూర్చున్నమీద గాని శేషాద్రిని, ఏ పనిమీద వెళ్ళింది, ఎక్కడకు వెళ్ళిందీ అడగలేదుబాబాయి. ఇది అడగ్గానే శేషాద్రికి ఏదో మైకంనుంచి మేలుకొల్పి నట్టయింది.

అవును అసలు తను ఏపనిమీద బయలు దేరాడు తనిప్పుడెక్కడున్నాడు? యిలా జరుగుతుందని ఎప్పుడన్నా అనుకున్నాడా?

శేషాద్రి హడావుడిగాలేచి సంచి అదీ తీసుకున్నాడు.

"వస్తాను మామయ్యా...! బస్‌కి టైమవుతుందిగా...!" అన్నాడు శేషాద్రి.

[మిగతా వచ్చేవారం]



# పరోపకారి

సత్యశ్రీ

(గతవారం తరువాయి)

శేషాద్రి ప్రవర్తనకు ఆశ్చర్యపోయాడు బాబాయి.

"యిదేమిట్రా...! యిప్పుడేగా వచ్చా! అప్పుడే వెళ్లడం ఏమిటీ... రెండురోజు లుండి వెళుదువు గాని—" అన్నాడు బాబాయి.

"అదికాదుమామయ్యా...!" అని ఏదో చెప్పబోతోంటే బాబాయి మధ్యలో అందుకున్నాడు.

"ఏదికాదు— నీసుఖం...! యిప్పుడు నువ్వు యింటికివెళ్లి మాత్రం వెలగబెట్టే రాచకార్యాలు ఏమున్నాయని...? వుండు. రెండురోజులు. చేనీలోపులో...?అంటూండగా, సుభద్ర బయటకొచ్చింది తల దువ్వుకుంటూ.

"చూడావే..." యిదప్పుడే యింటికెళతాడట...!" అన్నాడు బాబాయి సుభద్రకేసి చూస్తూ. సుభద్ర దిగులంతా పోయినట్టుంది, ముఖం ప్రశాంతంగానే వుంది.

సుభద్ర నవ్వింది...శేషాద్రికేసి చూచి మళ్లా నవ్వింది...! ఆ మందహాసంలో ఎన్నో ఎన్నో కెంపులు, రత్నాలు చప్పుడు చెయ్యకుండా శేషాద్రి వడిలో రాలినట్టయింది శేషాద్రికి.!

"అప్పుడే...! ఎలాగూ వచ్చావుగా శేషాద్రీ...! రెండురోజు లుండకూడదూ?" అంది సుభద్ర నవ్వుతూ. "పాపం!" అనిపించింది శేషాద్రిని చూస్తోంటే సుభద్రకు!

"అవునురా—! వుండు! నేనివ్వాళ [illegible]గం. బస్‌లో రామారావుదగ్గరకు వెళ్ళి వాణ్ని, ఆ వుంగరాలు జాగ్రత్తపట్టుకు లాక్కొస్తా...! నువ్వుచూచి చాలారోజులైందిగా వాణ్ని... మీరు ముగ్గురు చిన్నప్పుడు కలిసి ఆడుకునేవాళ్లుగా..." అన్నాడు బాబాయి.

శేషాద్రి మస్తిష్కంలో ఏవో ఏవో గత చరిత్రలు గిరగిరా తిరిగాయి. "అవును. ఆడుకునేవాళ్లం...!" తనలో తనే గొణుక్కున్నాడు.

అయితే యిప్పుడు యింటికి బయలుదేరాలో, బాబాయి కోరినప్రకారంగా, ముఖ్యంగా సుభద్ర అడిగిన ప్రకారం వుండిపోవాలో అర్థంగాక. సందిగ్ధావస్థలో పడ్డాడు శేషాద్రి.

"యింటికెళ్లకపోతే ఎలా...?" అనిపించింది.

"వుండకుండా వెళ్లిపోతే మాత్రం ఎలా?" అనికూడా అనిపించింది! తను మూర్ఖంగా వెళ్లిపోతే ఏమనుకుంటాడు ... బాబాయి? ముఖ్యంగా సుభద్ర– (తన) సుభద్ర— నోరారా పిలిచి వుండమన్నప్పుడు మాట త్రోసి వెళ్లిపోతే ఏమనుకుంటుంది...? తిక్కరాయుడు క్రింద కట్టదూ...!

సుదీర్ఘంగా యోచించి, చర్చించిన మీదట రెండురోజు లుంటానికే నిశ్చయించుకున్నాడు శేషాద్రి.

"యింతలో ఏం కొంపమునుగుతుంది? రేపు లేదు ఎల్లుండేగా వెళ్లిపోయేది." అనుకున్నాడు శేషాద్రి.

చేతులోసంచి క్రిందపెట్టి కుర్చీలో కూర్చుండిపోయాడు నవ్వుతూ.

"సరే—ఎల్లుండే వెళతాలే మామయ్యా!" అన్నాడు శేషాద్రి.

బాబాయి తృప్తిగా నవ్వాడు. సుభద్ర కూడా నవ్వింది. ఆ ముగ్ధమోహన దరహాసంతో పులకరించాడు శేషాద్రి.

—"చాలు—కనీసం ఆ మందహాసం కోసమైనా తను రెండురోజులు వుండొచ్చు. ఏవో ఏవో గతచరిత్రలు స్మరించుకుంటూ, మధురస్మృతుల్ని తలుచుకుంటూ, తియ్యని బాధను అనుభవించడంలో ఆనందం లేదూ?" అనుకున్నాడు శేషాద్రి.

మధ్యాన్నం రెండుగంటలకుబాబాయితో బస్‌వరకూ వెళ్లి సాగనంపివచ్చాడు. బాబాయి వెళ్ళేటప్పుడుకూడా వెళ్ళిపోవద్దని మరీచెప్పివెళ్లాడు, రేపు సాయంత్రానికి వస్తామంటూ.

శేషాద్రి యింటికొచ్చేసరికి టీ, టిఫిను తయారుగాపెట్టి వుంచింది సుభద్ర - పైగా తనకిష్టమైన వేడివేడి పకోడీలు."

"తీస్కో శేషాద్రీ...!" అంది సుభద్ర నవ్వుతూ.

శేషాద్రి టిఫిన్ చేసిన తరువాత టీ తాగుతోంటే సుభద్ర ప్రశ్నించింది:

"నువిప్పుడేం చేస్తూన్నావు శేషాద్రీ...! నిన్ను చూసి చాలా రోజులైంది కదూ...?" మల్లె పువ్వులాంటి కళ్లల్లో ఏదో చిలిపితనం కనిపించింది!

శేషాద్రి గుటక లేశాడు.

"ఏం చేస్తూన్నాడు...? నిరుద్యోగం!" అనుకుని పైకి, ప్రయత్నిస్తూన్నా...! మొన్న వైజాగ్ నుంచి యింటర్వ్యూవచ్చింది అన్నాడు తలవంచుకునే.

"అత్తయ్య కులాసాగా వుందా...?" మరో గుటక వెయ్యబోయాడు. అయితే గుటకపడక పొరపోయి, ఉక్కిరిబిక్కిరి అయ్యాడు శేషాద్రి...!

"ఆఁ...!" అన్నాడు నసుగుతూ.

తనకెందుకో యిప్పుడు సుభద్ర, తనంతట తను చనువుగా మాట్లాడిస్తోంటే సిగ్గుగావుంది మాట్లాడడానికి...మరి ట్రెయిన్‌లో యింత యిదిగా మాట్లాడలేదే...? అప్పుడు రామారావు మీద అలిగివస్తూంది కదూ. బహుశ ఆ 'మూడ్'లో వుండి వుంటుంది అనుకున్నాడు శేషాద్రి.

సాయంత్రం ఏమీ తోచక బాబాయి పాలేర్లతోకలిసి పొలంలో కెళ్ళాడు చూట్టానికి. పొలంలో పల్లెపడుచులు, పాటలు పాడుతూ వరికోస్తోంటే కాసేపు చూచాడు.

సాయంత్రం మునిమాపువేళకు యింటికి తిరిగొచ్చాడు శేషాద్రి.పనిమనిషి నీళ్లుతోడితే స్నానంచేసి, అరుగుమీద కుర్చీలో కూర్చున్నాడు. కూర్చున్న పదినిమిషాలకే యింట్లో నుంచి వంటమనిషి వచ్చింది.

"అన్నం పెట్టానండి...!" అంది వంటమనిషి.

**FREE**

అమూల్యమగు మీ జీవితము సౌఖ్యవంతముగా నుండుటకు గాను, రాజవైద్యుల సలహాలు వుచితముగా చెప్పబడును. వయస్సు, రోగసూచనలు చెప్పవలయును.

Contact
MADAN MANJARI PHARMACY
KALBADEVI
Ramwadi, BOMBAY-2.

శేషాద్రి సంశయించాడు - సుభద్ర ఏమయింది? "తను పిలువకూడదూ?" అనుకున్నాడు శేషాద్రి సంశయాన్ని కనిపెట్టి, "సుభద్రమ్మగారు గదిలో పడుకున్నారండి...! జరం తగిలిందంట!" అంది.

శేషాద్రి ఉలిక్కి పడ్డాడు. "జ్వరమా...! ఇంతలో ఎలా వచ్చింది...?" అనుకుంటూ లేచి, సుభద్ర పడుకున్న గదిలోకి వెళ్లాడు.

గదిలో సుభద్ర పడుకునివుంది. వంటినిండా దుప్పటి కప్పుకుంది. చలితో వణుకుతూ బాధపడుతోంది తలపట్టుకుని. చంటివాడు వేరే మంచంమీద పడుకునివున్నాడు.

సుభద్రస్థితి చూడగానే నీరయిపోయాడు శేషాద్రి!

"సుభద్రా-!" అంటూ పిలిచాడు.

సుభద్ర లేచింది.

"కూర్చో శేషాద్రీ-!" "ఏవిటో...అనుకోకుండా జ్వరంతగిలింది...! రాత్రి తడిశాను కదూ-?" అంది సుభద్ర...!

క్షణంసేపు! శేషాద్రికి ఏం మాట్లాడాలో తెలియలేదు.

"అరె! మామయ్య కూడా యింటి దగ్గర లేడే... యిప్పుడెలా...?" అన్నాడు. సుభద్ర నవ్వింది.

—"లేకపోతే మాత్రం ఏం...? జ్వరమేగా! అదయినా రాత్రి తడవబట్టి తగిలింది... రేపు ప్రొద్దున్నకు అదే జారుతుంది...!"

కొంతసేపు యోచించినమీదట, "ఇక్కడ డాక్టరెవరూ లేరనుకుంటా...!" అన్నాడు శేషాద్రి.

"ఈమాత్రానికి డాక్టరెందుకు...? నువ్వెళ్ళి భోజనంచెయ్యి! ఏం ఫరవాలేదు" అని పడుకుండిపోయింది సుభద్ర.

కొన్ని క్షణాలు అలానే నిలబడి, బయటకొచ్చాడు శేషాద్రి. భోజనంకూడా సరిగా సహించలేదు.

"ఇకమిటే...! మధ్యాన్నంకూడా బాగ నేమాట్లాడింది...! యింతలోనే యిది ముంచుకొచ్చిందే...?" పైగా మామయ్య కూడా యింటిదగ్గర లేడే...!" అని కంగారు పడ్డాడు శేషాద్రి.

పాలేరు జీతగాడు, అరుగుమీద మంచం వరుపువేసి పడుకుని సుదీర్ఘమైన యోచనలో పడ్డాడు...

అవతల గదిలోనుంచి సుభద్ర సన్నగా మూలుగుతూన్న శబ్దం వినిపిస్తోంది. శేషాద్రికి ఎంత ప్రయత్నించినా నిద్రరావడం లేదు... "సుభద్ర అలా బాధపడుతోంటే తనకు నిద్ర ఎలా పడుతుంది? యిటువంటి సమయంలో తను చెయ్యగల సహాయం ఏమిటి...?"

మంచంమీదనుంచి లేచి, గది దగ్గరకు వెళ్లాడు శేషాద్రి. గది తలుపులు జేరవేసి వున్నాయి—సందుల్లోనుంచి లోపలకు చూచాడు. లోపల చలిమునిషి కాళ్లు తోడుగా పడుకుంది.

శేషాద్రి ఆమెను బయటకు పిలిచాడు.

"ఎలావుంది సుభద్రకు?"

"జ్వరం ఎక్కువైందండి...! వళ్ళు మసిలిపోతుంది. పైగా ఏవో కలవరింతలు...!"

శేషాద్రి మంచందగ్గరకు వెళ్ళి చూచాడు. సుభద్ర మూలుగుతూ, ఏవో కలువరిస్తోంది. "రామారావుమీద అలిగివచ్చిందికదూ. అవే కలవరింతలు!" అనుకున్నాడు. వంటిమీద చెయ్యివేసి చూద్దామా అనుకున్నాడుగాని, ఎందుకో ధైర్యం చాలిందికాదు. నిలబడి పిలిస్తే. ఎక్కడో నూతిలోనుంచి సమాధానం వచ్చినట్టు వచ్చింది, సుభద్ర దగ్గరనుంచి.

శేషాద్రి తేజారిపోయాడు. "ఇక ఆలస్యం చెయ్యకూడదు!" అనుకున్నాడు. వెంటనే అక్కడినుంచి బయటకొచ్చేశాడు—

అప్పటికి రాత్రి 8-30 అవుతుంది.

ప్రక్కనే వున్న పాకలో పడుకున్న పాలేర్ని నిద్దర్ని లేపాడు.

"పదండి...! ఏలూరు వెళ్లాలి...!" అన్నాడు.

వాళ్ళకు దేనికో అర్థంకాలేదు మొదట.

"సుభద్రకు జ్వరం ఎక్కువైంది బండి కట్టండి, డాక్టర్ని తీసుకురావాలి...!" అంటూ తొందర పెట్టాడు శేషాద్రి.

వాళ్ళు కంగారుగా బండికట్టి తీసుకొచ్చారు.

"తొందరగా పోనివ్వండి త్వరగా!" అంటూ ఎక్కి కూర్చున్నాడు శేషాద్రి. అక్కడికి ఏలూరు రెండు మైళ్ళు వుంటుంది. తారోడ్డే కాబట్టి బండి తొందరగానే చేరుకుంది.

బండి ఏలూరు చేరకోగానే ఏ డాక్టరుదగ్గరకు వెళ్ళి పిలవాలో సందిగ్ధంలో పడ్డాడు. ఎవరి దగ్గరకువెళ్ళి యిప్పుడు రమ్మన్నా, ముందు జేబులో రూపాయలు పడ్డందే అంతదూరం రారు. అయితే రూపాయలకోసం తనిప్పుడు వెతుక్కోవలసిన పనంటూ లేదు. తను పీకమీద కూర్చుని పనులు చేసుకొస్తున్న అద్దె డబ్బు వుందిగా...! అది ఈ విధంగా వినియోగపడుతుందని ఏనాడైనా ఊహించాడా తను...? అసలు అక్కడ దిగుతాడని, ఈ విధంగా పరిణమిస్తుందని అనుకున్నాడా...?

బండిని రోడ్డు కార్నర్‌లో ఆపుచేసి, వాళ్ళను అక్కడుండమని, తను రెండు మూడు సందులు దాటి ఒక మేడ ముందు ఆగాడు.

"డా॥ శ్రీనివాసరావు...! తనకు బాగా తెలుసు...! తన తండ్రికి మంచి స్నేహితుడు కూడా...! అడిగిన వెంటనే వస్తాడు..." అనుకుంటూ మెట్లెక్కి, అరుగుమీదకొచ్చాడు శేషాద్రి—

ప్రక్కన ఉన్న ఆఫీసు రూము యింకా తీసేవుంది—10 గం॥ అయితే గాని కట్టెయ్యడాయన. గదిలో ఎవరో యిద్దరి ముగ్గురితో కలసి మాట్లాడుతున్నాడు డాక్టరు.

అంతలో ఒక కంఠస్వరం వినగానే ఉలిక్కిపడ్డాడు శేషాద్రి. రెండడుగులు వేసి, ప్రక్క కిటికీలోనుంచి లోపలకు చూచాడు. కాళ్ళు తడబడ్డాయి...! చెమటలుపోశాయి. "ఎవరది...? తన తండ్రి...! యిక్కడికెందుకొచ్చాడు...?"

అంతే, వెంటనే గిరుక్కున వెనక్కి తిరిగి, ఊపిరి బిగపట్టుకుని, చర చరా నడచి, సందు దాటి, బండివున్న కార్నర్ దగ్గరకొచ్చిపడ్డాడు ఒగర్చుకుంటూ...




## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నది, మీ పరిస్థితులు సర్వసుఖకరించినా మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక కార్డుకొరకైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, జేరి వివరములున్నూ, మీ పరిస్థితి చిరునామా యున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గణించి, మీరు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధినిక్షేపములు, లాటరీ, ఆకస్మాద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జిలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన ఫోకస్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒక సారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయుండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.

# ★ పరోపకారి ★

"పదండి...! రామచంద్రరావుపేటకు పోనియ్. ఇక్కడ డాక్టరు లేడు...!" అని బండిలో చతికిలబడిపోయాడు.

"యింకా నయం...! తనుకనిపిస్తే యింకే మన్నా వుందా...? తను వచ్చిన పని తెలిస్తే...? తను చాలా అదృష్టవంతుడు ఈ రోజు...!" అనుకున్నాడు.

అసలు తన తండ్రి యిక్కడకు ఎందుకొచ్చినట్టు...? డాక్టరుతో అంత అవసరంగా యింత రాత్రిలో, అంత దూరం నుంచి వచ్చి మాట్లాడాల్సిన అవసరం ఏముంటుంది...? ఒకవేళ తన తల్లికి మరీ ప్రమాదంగా వుందా...?

ఇది తలుచుకున్న తరువాత గుండె ఝల్లుమంది శేషాద్రికి.

"అసంభవం...! యింతలోనే ఏం ప్రమాదం ముంచుకొస్తుంది...?" అంటూ సమాధానపడ్డాడు...అయితే తన తండ్రికి, అంత దూరంనుంచివచ్చి డాక్టర్‌తో మాట్లాడాల్సిన అవసరం ఏమిటో అర్థం కాలేదు—

"ఏమిటో! అంతా అయోమయంగావుంది...అసలు యిలా జరుగుతుందని తను అనుకున్నాడా...? రేపు రాత్రికల్లా యింటదగ్గరుంటాడతను—యింతలోనే కంగారుపడటం దేనికి...?" అనుకున్నాడు.

బండి రామచంద్రరావుపేటలో ఒక డాక్టరింటి దగ్గర ఆగింది. గబగబా బండిదిగి లోపలికెళ్ళాడు. డాక్టరప్పుడే భోజనంచేసి బయటకొచ్చాడు.

విషయం అంతా చెప్పి, తమరు ఒకసారి దయచెయ్యాలి...!' అన్నాడు వినయంగా.

డాక్టరు కదలనట్టే కనిపించాడు—యిక ఆలోచించగూడదనుకుని జేబులోనుంచి పాతికరూపాయలు తీసి డాక్టరు చేతిలో పెట్టాడు. అప్పుడు శేషాద్రి చేతులు గబగబా వణికాయి.

డాక్టరు ముఖం వికసించింది. నవ్వాడు.

"అయ్యొయ్యో......ఎందుకలా వణుకుతున్నారు—? ఏం ప్రమాదం లేదు. నే వస్తున్నాగా...!" అంటూ ధైర్యం చెప్పి లోపలకెళ్ళాడు.

శేషాద్రి సిగ్గుపడ్డాడు. "ఛీ! తను వణుకుతున్నాడా? తనింత పిరికివాడేం? యింటి దగ్గర ఈరూపాయలకు ఆమాత్రం సమాధానం చెప్పలేడూ—?" అని తనలో తనే తన పిరికితనానికి నవ్వుకున్నాడు శేషాద్రి.

డాక్టరు రాగానే, బండెక్కాడు.

బాబాయి యింటిదగ్గర బండి ఆగేసరికి 10 గం॥ అయింది. బండిదిగి గబగబా లోపలకు వెళ్ళారు. తలుపుతట్టాడు శేషాద్రి. పనిమనిషివచ్చి గదితలుపు తీసింది.

"సుభద్ర కెలా వుంది......డాక్టరొచ్చారు...!" అంటూ గదిలోకెళ్ళారు. సుభద్ర నిద్రపోతుంటే పిలిచి లేపాడు.

"ఎలా వుంది సుభద్రా? డాక్టరుగారొచ్చారు...!"

సుభద్ర నిద్రమత్తుతో లేస్తూనే తెల్లపోయింది.

"అరె! ఈమాత్రందానికి డాక్టరుగార్నెందుకు తీసుకొచ్చావు? జ్వరం జారిపోయిందిగా!"

డాక్టరు సుభద్ర చెయ్యిచూచి, ఒక యింజక్షన్ యిచ్చాడు సుభద్ర వద్దంటున్నా వినిపించుకోకుండా.

"మరేం ఫరవాలేదమ్మా......! రేపటికి పూర్తిగా జారిపోతుంది...! మామూలు జ్వరమే...! మరేం కంగారుపడకండి...!" అని బయటకొచ్చేశాడు.

మళ్ళా అతన్ని బండెక్కించి, యింటి దగ్గర దింపిరమ్మని పంపించాడు పాలేర్ని—పంపి సుభద్ర వున్న గదిలోకి వచ్చాడు.

"యిందాక నీ పరిస్థితిచూస్తే నాకు కంగారు ఎత్తింది...! మామయ్యకూడా యింట్లో లేరందులో. నాకు భయమేసింది. అందుకనే డాక్టర్ని తీసుకొచ్చాను—" అంటూ ముందుగానే విన్నవించుకున్నాడు సుభద్రేమన్నా అంటుందేమోనని.

ఏమయినా శేషాద్రిచేసినపని అనవసరమే ననిపించింది సుభద్రకు...! "ఎందుకు శేషాద్రీ...! యింతమాత్రం దానికే అంత కంగారెందుకు? రెండు మైళ్ళు వెళ్ళి డాక్టర్ని తీసుకురావాల్సిన అవసరం ఏముందని...! విజిటింగ్ ఫీజు అదీ దండగ...అందులో రాత్రులు...యింత దూరంరావాలంటే...ఎంతయిందేమిటి...? కనీసం డాక్టరుకోసం ఏలూరు వెళుతున్నాననికూడా చెప్పలేదె నాతో...!" అంది సుభద్ర.

"ఫీజెందుకూ...? ఆయన నామిత్రుడే! మనబండే తీసుకెళ్ళాంగా! యింతలో యిప్పుడు నవ్వపోయిందిమాత్రం ఏముందని...!" అంటూ బొంకాడు శేషాద్రి.

సుభద్రను యిక మాట్లాడకుండా పడుకోమనిచెప్పి, తను అరుగుమీద కొచ్చాడు.

ప్రక్కమీద పడుకుని ఏదో ఏదో ఆలోచిస్తూ చాలా సేపటికిగాని నిద్రపోలేదు శేషాద్రి.

* * *

తెల్లవారిం తరువాత సుభద్రకు జ్వరం పూర్తిగా జారిపోయి తేలిగ్గావుంది – శేషాద్రికికూడా హృదయం చాలా తేలిక అనిపించింది...!

"తన కర్తవ్యం తను నెరవేర్చుకున్నాడు...! అది సుభద్రకు యిష్టంలేకపోయినా తనకు తృప్తిగావుంది...అంతే చాలు...! మామయ్యకూడా యింటిదగ్గర లేనందుకు మాట దక్కించుకున్నాడతను.!" అనుకున్నాడు శేషాద్రి- అయితే యింటి దగ్గర పరిస్థితి ఎలావుందో అనికూడా అనుకున్నాడు.

సుభద్ర, కాఫీ, నేతి పెసరట్లు తీసుకొస్తే తీసుకున్నాడు—అదయినా పరధ్యాన్నంగా, ఏదో ఆలోచిస్తూ, నెమ్మదిగా ఎక్కించాడు.

"తనిప్పుడు మామయ్య వచ్చిందాకా వుండాలా...? యింటికెళ్ళాలా...?' అనుకున్నాడు. ఎలాగయినా రాత్రి తన తండ్రి డాక్టర్‌తో మాట్లాడ్డం చూచింతరువాత ఎందుకో అనుమానంగానే వుంది శేషాద్రికి.

"బాబాయి యివ్వాళే వస్తాడని నమ్మకం మాత్రం ఏముంది...? మరో రెండురోజులు పట్టగూడదా? అసలు తను రామారావును చూడాల్సిన అవసరం ఏమిటి...? తనకు వాడితో పనేముందని...? అసలు తను యిక్కడ ఈ విధంగా చిక్కుపడాల్సి వస్తుందనుకున్నాడా...?

పెంకుర్చీలో పడుకుని కాళ్ళుచాపి దీర్ఘంగా ఆలోచిస్తూండగా, మెఱుపులా మరో కొత్త అనుమానం ఒకటి శేషాద్రి మస్తిష్కంలో ప్రవేశించింది.

ఉలిక్కిపడి లేచాడు.

"అవును"! తన తండ్రి యిక్కడకొస్తే...? తప్పకుండా వస్తాడు? యింత దూరంవచ్చి, మామయ్యను కలుసుకుందామనే ఉద్దేశంతో రాకుండా మానడు...! యింకా నయం! తనకు యింతవరకూ అది తట్టనేలేదు...!"


RATNAM'S 'N' OIL

సేవించిన పూర్ణ సంతోష సౌఖ్యము లనుభవించగలరు. 1 సీసా రూ. 11-4-0.

ఎడ్రెస్సుతో జాబు వ్రాయండి.

డాక్టర్. రత్నం సన్స్,

మలకపేట బిల్డింగ్స్, ఆజంపురా మార్కెట్ వద్ద— హైద్రాబాదు-2.





నారసింహ లేహ్యము

బంగారుతో చేరినది. మేహము, ధాతు, విస్పత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధికల్గించును 20 ది వస్తి రు. 1-4-0. పోస్టేజిరు. 1-1-0

వి. వి. ఎ అండ్ కంపెనీ ఆయుర్వేద వస్తుశాల, పెరిదేపి (PO) నెల్లూరుజిల్లా.

వెంటనే కుర్చీలోనుంచి లేచి, గోడకు తగిలించివున్న సంచి అది తీసుకున్నాడు—ఏమయినాసరే యిక ఆగకూడదనుకున్నాడు శేషాద్రి.

సుభద్ర యింట్లో వుంటే పిలిచాడు.

బయటకొచ్చింది సుభద్ర.

"నే వెళతాను సుభద్రా...! బస్‌కి టైం అయిందిగా...!" అన్నాడు. సుభద్ర తెల్లబోయింది...

"అదేమిటి శేషాద్రీ...? బాబాయి వచ్చిందాకా వుంటానన్నావుగా! యింకెంత యివ్వాళ సాయంత్రానికి వస్తారు...!" అంది సుభద్ర శేషాద్రికి యింత తొందరలో వెళ్ళాల్సిన అవసరం ఏమిటో అర్థంగాక.

"కాదు సుభద్రా—! నాన్న తొందరగా రమ్మంటూ కబురు చేశాడట...! రాత్రి ఏలూరులో ఓమిత్రుడు కలిసి చెప్పాడు...! బాబాయిని ఏమీ అనుకోవద్దని చెప్పు...! మళ్ళీ రెండురోజుల్లో వస్తానుగా, రామారావును మాట్టానికి...!" అంటూ, మెట్లు దిగి, సుభద్ర వుండమని బలవంతంచేస్తూన్నా వినిపించుకోకుండా బయటకొచ్చేశాడు శేషాద్రి...!

శేషాద్రి ప్రవర్తనకు ఆశ్చర్యపోయింది సుభద్ర.

"ఏమిటో...! వింతమనిషి...! ఏం చేస్తూంటాడో తనకే తెలియదు—తిక్కరాయుడు...!" అనుకుంది సుభద్ర.

శేషాద్రి సేగుగా బస్ స్టాండ్ దగ్గర కొచ్చి, అప్పుడే కదలబోతూన్న బస్సును ఆపి, ఎక్కి కూర్చుండి పోయాడు...

బస్, తార్రోడ్డుమీద శరవేగంగా పరుగెత్తుతోంది. శేషాద్రి ఏదో తలపోస్తూ, బయటకు మాస్తూ కూర్చున్నాడు.

ఆరాత్రి, ట్రెయిన్‌లో సుభద్ర కలిసింది మొదలు, యిప్పటివరకు జరిగిన సంఘటనలు శేషాద్రి మస్తిష్కంలో తిరుగుతూన్నాయి.

అదే అదే పదే పదే తలచుకుంటూన్నాడు శేషాద్రి...

"నిజంగా యిలా జరుగుతుందని ఏనాడయినా ఊహించాడా...! అసలు ఈ సంఘటనలు తన జీవితంలో మళ్ళా మర్చిపోగలడా...? ఎలా మర్చిపోగలడు...ఒకనాటి మధుర స్మృతుల్ని, ఎప్పుడో ఒకప్పుడు, తీరికసమయాల్లో, ఏకాంతంగా కూర్చుని, తలచుకుంటూ, తియ్యని బాధను అనుభవిస్తోంటే అందులో ఎంత ఆనందం వుంది...?" అనుకున్నాడు.

మధ్యాహ్నం 12.30 గం॥ గాని బస్ శేషాద్రి ఊరు చేరుకోలేదు— హడావుడిగా బస్ దిగి యింటిముఖం పట్టాడు శేషాద్రి.

తను యింట్లో అడుగు పెట్టగానే అడిగే ప్రశ్న, "యిన్నాళ్ళూ ఎక్కడున్నావురా...?" అంటూ, రెండోది, "చౌదరి అద్దయిచ్చాడా...?" అంటూ రెండో ప్రశ్న.

వీటికి సమాధానం ముందుగానే ఊహించుకుని సుద్ధంగా వుంచుకున్నాడు శేషాద్రి—

యింటికి చేరుకుంటూన్న కొద్దీ, వాతావరణం ఎలా వుంటూందో, అని, గుండెలు కొట్టుకొంటూన్నాయి...అయితే యింట్లో అడుగు పెట్టగానే, శేషాద్రి ఊహించిన వాతావరణం ఏమీ లేకుండా ప్రశాంతంగా వుండటం చూచినమీదట కొంత హృదయం తేలికనిపించింది శేషాద్రికి.

నెమ్మదిగా తల్లి పడుకున్న గదిలోకి వెళ్ళాడు. తండ్రిజాడ ఎక్కడా కనిపించలేదు. తల్లి మంచంమీద కూర్చొనివుంది. ప్రక్కన చెల్లెలు కూర్చొని కాఫీ కాబోలు చల్లారబోస్తోంది.

శేషాద్రిని చూడగానే వెంటనే లేచింది చెల్లెలు.

"అమ్మా...! అన్నయ్య వచ్చాడే...!" అంది...

కొడుకును చూడగానే పెన్నిధిని చూచినట్లైంది అవిడకు—నెత్తిమీదనుంచి ఏదో పెద్దబరువు దించినట్లైంది.

"యిన్నాళ్లూ ఎక్కడున్నావురా నాయనా...! నీకోసమే చూస్తూన్నాం! యింతకీ అద్దయిచ్చాడా చౌదరీ...?" అంది తల్లి.

శేషాద్రి తొణక్కుండా, కుర్చీలో కూర్చుంటూ అన్నాడు:

"లేదు—మరో పదిరోజులు పోయిం తరువాత రమ్మన్నాడు...! అసలు నే వెళ్ళగానే యింటిదగ్గర లేండే—! వాడొచ్చేవరకూ కూర్చునేసరికి యింత ఆలస్యం అయింది...!"

తల్లి నిరుత్సాహ పడిపోయింది.

"నువ్వంతే రా బాబూ! నోట్లో నాలుక లేదు—వాడు లేదని వట్టిచేతులు చూపితే తెల్లముఖం వేసుకు తిరిగొచ్చావు...! యిలా జరుగుతుందనే నిన్నటే మీ నాన్న వెళ్లారు చౌదరీదగ్గరకు...! ఆయనవెళితే వూరుకోరులే! పీలకపట్టుకులాగి, మరీ వసూలు చేసుకొస్తారు...! నాన్న నీకు కలవలేదూ.?"

శేషాద్రి ఉలిక్కిపడ్డాడా! గుండె గొంతుకులోకి వచ్చింది!

"నాన్న, చౌదరీదగ్గరకు వెళ్ళాడు...? ఎందుకూ దండగ...!" అంటూ ఉక్రోషంతో, కోపంతో లేచాడుకుర్చీలోనుంచి

"దండగేముందిరా...! నువ్వెళ్ళి వట్టినే తిరిగొచ్చావుగా...రెండునెల్ల అద్దె...! మనయింట్లో పరిస్థితులు యిలా పెట్టుకుని ఎన్నాళ్లని వదిలేసుకు కూర్చుంటాం...! వచ్చేటప్పుడు పేటలో మీ మామయ్యను కలుసుకొని ఏమన్నా అడగమని కూడా చెప్పాను...! నీకసలు సంసారమంటే నే పట్టించుకోవు...! ఎట్లారా...?" అంటూ కాసేపు తల్లి విసుక్కుంది...

శేషాద్రికి యిక ఏమిచెయ్యాలో పాలుపోలేదు... 'కొంప మునిగింది!' అని అనుకున్నాడు—"యిలా జరుగుతుందని ఎప్పుడన్నా వూహించాడా...?"

ఇక శేషాద్రిలోవున్న, కోపం, ఉక్రోషం కట్టు తెంచుకుని బయటకు చిమ్మింది. యిక అక్కడుండలేక గబగబా బయటకు వెళ్లిపోబోయాడు...


"అదేమిట్రా...! మళ్లా ఎక్కడకు...! అన్నంతిని వెళ్ళకూడదూ...?" అంది తల్లి..

"ఎక్కడికి...! చావడానికి..." అన్నాడు శేషాద్రికోపం ఆపుకోలేక...

శేషాద్రికి అంతకోపం ఎందుకో అర్థం కాలేదు.

చరచరా నడిచివెళ్ళే శేషాద్రిని చూచి! ఏడింత తిక్క రాముడేం...? "అనుకుంది తెల్లబోతూ!

★

అనేక సంవత్సరముల అనుభవముతో నవీన పద్ధతులలో మాచే తయారుచేయబడిన యినుప పెట్టెలు, ఉక్కు బీరువాలు, క్యాష్ బాక్సులు, మరియు ఆఫీసు రాకులు సరసమైన ధరలకు సకాలములో తయారుచేసి యివ్వగలము.

ఆంధ్రదేశపు ఈ పరిశ్రమను ప్రోత్సహించండి.

# ఆంధ్ర సేఫ్ కంపెని,

| షోరూము: | వర్కుషాపు |
| --- | --- |
| సరస్వతీటాకీస్ రోడ్, | మునిసిపల్ ఆఫీసురోడ్, |
| విజయవాడ-1. | విజయవాడ-1: |

బ్రాంచి: ప్రకాశంరోడ్ - విజయవాడ-2.
మెయిన్ రోడ్, చీరాల.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యపట్టణములలో సేల్సు ఏజంట్లు కావలెను. వివరములకు వ్రాయండి.